నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం ఫిబ్రవరి 29, 2024 www.navatelangana.com

చెరుకు క్రషింగ్ ముగిసివేత

నవతెలంగాణ-నిజాంసాగర్


పూజలు చేస్తున్న మేనేజర్, ప్రతినిధులు, సిబ్బంది

నిజాంసాగర్ మండలంలోని మాగీ గ్రామంలోని గాయత్రి షుగర్ పరిశ్రమ నందు 2023-24 సంబంధించి చెరుకు క్రషింగ్ బుధవారంతో ముగిసిందని పరిశ్రమ జనరల్ మేనేజర్ వెంగల్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 3,62,197 మెట్రిక్ టన్నుల చెరుకు క్రషింగ్ చేసినట్టు వెల్లడించారు. బుధవారం పూజలు చేసి క్రషింగ్ నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు, సుబ్బారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, సుగుణ భూషణ్ రావు,ప్రభాకర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అరాచకాలు : ఎంపీ అరవింద్

నవతెలంగాణ-బోధన్

కాంగ్రెస్ పార్టీ పాలనలోనే హిందువులపై అఘాయిత్యాలు, అరాచకాలు ఘోరంగా జరిగాయని జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. బుధవారం రాత్రి బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కొమరం భీమ్ క్లస్టర్ విజయ సంకల్ప యాత్ర సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న మోడీకి మరొకసారి ఓటు వేసి మూడవసారి ప్రధానిగా గెలిపించాలని కోరారు. కరోనా కాలంలో సైతం కులమతాలకు అతీతంగా సేవలు అందించిన మోడీ భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలిపారన్నారు. త్వరలో సీఏఏ అమలు చేస్తామని అన్నారు. శ్రీరాముడి ప్రతిష్టాపన సందర్భంగా దేశ విదేశాలు హర్షిస్తే కాంగ్రెస్ నాయకులు కన్నెత్తి చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతిపరులపై అక్రమార్కులు ఈడీ చర్యలు తీసుకుంటుందన్నారు. బోధన్ బీదర్ రైల్వే లైను మంజూరు చేసి బోధన్ ను అతిపెద్ద జంక్షన్ గా మారుస్తామన్నారు. 35 సంవత్సరాల పసుపు రైతుల కల నెరవేర్చామని నేడు నిజామాబాద్ మార్కెట్లో 14300/-లకు క్వింటాలు పసుపు ధర ఉందన్నారు.

పల్లెల్లో 'పార్లమెంట్' వేడి

- ఓట్లను ప్రసన్నం చేసుకునేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు
- మద్దతు కోరుతూ గ్రామాల బాట పట్టిన నేతలు

నవతెలంగాణ-నసురుల్లాబాద్



రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు జరిగి రెండు నెలలు గడిచిపోయినా.. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఎన్నికల వేడి తగ్గలేదు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పాటు పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నప్పటికీ పల్లెల్లో మాత్రం రాజకీయ చర్చ కొనసాగుతూనే ఉంది. అందుకు ప్రధాన కారణం పార్లమెంట్, గ్రామ పంచాయతీ ఎన్నికలే. సర్పంచ్‌ల పదవీకాలం పూర్తికాగా.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత జీపీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉండటంతో వారు ప్రజలను కలుస్తూ ఉన్నారు. దీంతో పాటు పార్లమెంటు ఎన్నికలు రానుండటంతో ఆయా పార్టీల నుంచి ఆశావహుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో జోరుగా ప్రచారం చేపడుతున్నారు. పెద్దపెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు.

వివిధ పార్టీలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలకు తమ పార్టీకి మద్దతు పలకాలంటూ బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పటికే ప్రచారం ప్రారంభించారు. గ్రామాల్లో గత వారం రోజుల నుంచి ఎన్నికల ప్రచార కార్యక్రమం కొనసాగుతుంది. గ్రామాల్లో ఏ మూలకు వెళ్లిన పార్లమెంట్ ఎన్నికల విషయమే ఓటర్లు చర్చించుకుంటున్నారు. ఇందుకోసం ఆశావహుల సంఖ్య భారీగా పెరిగింది. ఓటర్లు ప్రసన్నం చేసుకోవడం కోసం ఇప్పటి నుంచి ఎవరికి వారు ప్రయత్నాలు మొదలుపెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా గత తొమ్మిది సంవత్సరాలగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో పార్లమెంట్ ఎంపీ అభ్యర్థులను సైతం ఆ పార్టీకి చెందిన వారే ఎక్కువగా అప్పుడు గెలిచారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు గెలుపొందాలని వ్యూహంతో ప్రధాన నాయకులు ఇప్పటికే నియోజకవర్గ, మండల స్థాయిలో నాయకులతో చర్చలు కొనసాగుతున్నాయి. అలాగే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావాలంటే బిజెపి నాయకులు బిజెపి చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బిజెపి బీఆర్ఎస్ పార్టీలో ఆశావహులు ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. టికెట్ ఎవరికి వచ్చిన సంపూర్ణ మద్దతు తమది ఉంటుందని ఆయా పార్టీల ఆశావాలు కార్యకర్తల మద్దతు కోరుతున్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాతనే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. కానీ ఆశావులు మాత్రం ఎప్పుడు ఎన్నికలు జరిగినా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తిప్పలు

పార్లమెంట్, గ్రామపంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా పోటీ చేయాలనుకునే ఆశావావులందరూ ఇప్పటి నుంచే ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తిప్పలు పడుతున్నారు. అందుకోసం గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నాయకులు ఓటర్ల మంచి చెడు తో పాటు శుభకార్యాలకు నగదు రూపంలో బహుమతులు అందించి ప్రసన్నం చేసుకుంటున్నారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన పోటీ చేసి గెలుపొందడమే లక్ష్యంగా ఓటర్లను మచ్చిక చేసుకుంటున్నారు.

ఎన్నికల ప్రకటన కోసం ఎదురుచూపులు

పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ కోసం ఆశావహులతో పాటు ఓటర్లు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే అధికార యంత్రాంగం ఓటర్ల జాబితా ఎన్నికల సిబ్బంది తదితర ఎన్నికలకు కావాల్సిన సామాగ్రిని సమకూర్చిందనే సమాచారం. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ఇంకా విడుదల కాలేదు కానీ గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తుందో తెలియక కొందరు తికమక పడుతున్నారు. దీంతో పోటీ చేయాలనుకునే వారితో పాటు ఓటర్లు కూడా ప్రకటన కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

తొలిరోజు ప్రశాంతం

- ఇంటర్ పరీక్షలు షురూ
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1206 మంది విద్యార్థులు గైర్హాజరు.. ఒకరు డిబార్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కామారెడ్డి


పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమైయ్యాయి. తొలిరోజు ఇంటర్ మొదటి సంవత్సరం సెకండ్ లాగ్వేజ్ తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, అరబిక్ భాషలలో పరీక్షలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1206 మంది విద్యార్థులు తొలిపరీక్షకు గైర్హాజరు అయ్యారు. నిజామాబాద్ జిల్లాలో ఒకరు డిబార్ కాగా.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తొలిరోజు ప్రశాంతంగా ముగిసింది.

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 19,117 మంది విద్యార్థులకు గాను 795 మంది విద్యార్థులు హాజరు కాగా 18,322 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో జనరల్ 16,717 మంది విద్యార్థులకు గాను 609 మంది విద్యార్థులు గైర్ హాజరు కాగా 16,108 మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ 2,400 మంది విద్యార్థులకు గాను 186 మంది విద్యార్థులు గైర్ హాజరు కాగా 2,214 మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఈ పరీక్షలలో ఒక విద్యార్థి పైన మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు అయ్యింది. మొత్తం 795 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజర్ అయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్ తెలిపారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 48 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశామని అన్నారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి నిజామాబాద్ పట్టణంలో తొమ్మిది పరీక్ష కేంద్రాలను పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్, రజియుద్దిన్ అస్లాం, దేవరాం 5 పరీక్ష కేంద్రాలను , హై పవర్ కమిటీ డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో ఆరు పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్క్వాడ్ లు 8 పరీక్ష కేంద్రాలను , ఫ్లైయింగ్ స్క్వాడ్లు 20 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. నవిపేట మోడల్ కళాశాల పరీక్షా కేంద్రంలో ఒక విద్యార్థి పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు అయినట్లు డిఐఇఓ తెలిపారు.


నిజామాబాద్‌లో డీఐఈవో రఘురాజ్..

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 37 సెంటర్లలో పరీక్షలు కొనసాగగా, మొదటి సంవత్సరం విద్యార్థులు 9750 కాగా పరీక్షలకు 9329 మంది హాజరై 411 మంది గైర్హాజరైనట్టు తెలిపారు. బైపీసీసీ సీఈసీఎంఈసి తదితర కోర్సులకు సంబంధించిన విద్యార్థులు 8211 మంది విద్యార్థులు బుధవారం మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 7925 విద్యార్థులు హాజరై 286 మంది గైరాజరయ్యారని, ఒకేషనల్ కోర్సులో 1539 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 1404 మంది విద్యార్థులు హాజరై 135 మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఆయన తెలిపారు.

వ్యక్తిని కాపాడిన హెడ్ కానిస్టేబుల్‌కు రివార్డు

నవతెలంగాణ-పిట్లం


రివార్డు అందుకుంటున్న సాయగౌడ్

మండల పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ గోకన్ సాయగౌడ్ ఉత్తమ సేవలు అందించినందుకు గాను బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో సింధు శర్మ రివార్డ్ అందజేశారు. కాగా మండల కేంద్రంలోని శాంతి నగర్ కాలనీలో ఇటీవల ఒక వ్యక్తి కుటుంబ కలహాలతో ఇంటిలోని దూలానికి ఉరి వేసుకోగా చుట్టుపక్కల వారు ఈ సమాచారాన్ని పోలీసులకు తెలుపగా హెడ్ కానిస్టేబుల్ గోకన్ సాయా గౌడ్ స్పందించి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని బాధిత వ్యక్తికి సిఆర్పి చేసి ప్రాణాలు కాపాడినందున రివార్డ్ వరించినట్లు ఆయన తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన మేలు

- క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్



౨ బహుమతులు అందుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-కామారెడ్డి

చదువుకున్న వ్యక్తులు సైబర్ నేరాల బారిన పడుతున్నారని, ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలని క్రైమ్ డిఎస్పి శ్రీనివాస్ అన్నారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు డిజిటల్ లావాదేవీలు, పొదుపు, మ్యూచువల్ ఫండ్స్, సైబర్ నేరాలు, ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాదుతు కష్టపడి సంపాదిస్తే డబ్బు విలువ తెలుస్తుందని, సరైన మార్గంలో పొదుపుగా ఖర్చు పెట్టాలని సూచించారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్, లీడ్ బ్యాంకు ఎల్డీఎం సుదీర్ భార్గవ్, అధికారులు పాల్గొన్నారు.

అక్రమ విద్యుత్ కలెక్షన్లపై ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకోవాలి

- ఇరిగేషన్ డిఈఈ వెంకటేశ్వర్లు


అక్రమంగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తున్న అధికారులు


నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

పోచారం ప్రధాన కాలువలో అక్రమంగా మోటార్లను పెట్టి స్టార్టర్ డబ్బులకు విద్యుత్ వైర్లను పెడుతున్న రైతులపై ట్రాన్స్కో అధికారులు చర్యలు తీసుకోవాలని డిఈఈ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం రోజు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మాల్‌తుమ్మెద నుంచి రాఘవపల్లి వరకు అక్రమ మోటర్ల కలెక్షన్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచారం ప్రధాన కాలువపై అక్రమంగా 400కు పైగా మోటార్లు ఉన్నాయని తెలిపారు. అక్రమంగా మోటార్లను పెట్టడమే కాకుండా స్టార్టర్ డబ్బులకు విద్యుత్ షాక్ తగిలే విధంగా వైర్లను బిగిస్తున్నారని స్టాటర్ డబ్బాలు ప్రమాదకరంగా మారాయని తెలిపారు. రైతులెవరూ పోచారం కెనాల్ పరిసరాల్లో ఉన్న స్టార్టర్ డబ్బులను తాకకూడదని సూచించారు. ఈ విషయంపై ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకోవాలని డి ఈఈ సూచించారు.

అనుమతి లేదు.. సమాచారం ఇవ్వలే

- నాలుగు నెలలుగా విధులకు డుమ్మా కొట్టిన ఓ ఉపాధ్యాయుడు
- అయినా పట్టింపులేని విద్యాశాఖాధికారులు
- మండిపడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు

నవతెలంగాణ-నిజాంసాగర్



ఉన్నతాధికారుల పట్టింపులేని తనంతో పలువురి ఉపాధ్యాయుల పనితీరు వివాదాస్పదం అవుతున్నాయి. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారిని క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చాలిన ఉపాధ్యాయుల్లో పలువురు దారి తప్పుతున్నారు. ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా, అనుమతి సైతం లేకుండానే ఇష్టానుసారంగా విధులకు డుమ్మా కొడుతున్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ అంతంతగా ఉండటంతో పలువురు ఉపాధ్యాయుల తీరు ఆడిండే ఆటగా, పాడిందే పాటగా తయారవుతుంది. దీంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు.

నిజాంసాగర్ మండలం మల్లూర్‌లోని ఓ స్కూల్‌లో ఓ ఎస్‌జీటీ ఉపాధ్యాయుని తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. గతేడాది నవంబర్ 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మెడికల్ లీవ్ పెట్టగా.. తదనంతరం 18వ తేదీ నవంబర్ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 27వ తేదీ వరకు సమాచారం, అనుమతి లేకుండానే విధులకు డుమ్మా కొట్టారు. ఇంత జరుగుతున్నా ఇతర ఉపాధ్యాయులు సైతం అధికారులకు సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. ఎంఈవోలు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ఆకస్మిక తనిఖీలు చేపడితే ఇలాంటి విషయాలు వెలుగులోకి వచ్చేవి. కానీ ఎలాంటి తనఖీలు లేకపోవడంతో పలువురు ఇష్టానురాజ్యంగా విధులకు హాజరువుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. ఉపాధ్యాయుల పనితీరు ఇలా ఉంటే ప్రభుత్వ విద్యావ్యవస్థ కుంటు పడే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వాలు విద్యారంగం బలోపేతానికి చర్యలు తీసుకుంటూ, సౌకర్యాలు కల్పిస్తూ.. కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను మెరుగుపరుస్తుంటే.. పలువురు ఉపాధ్యాయులు మాత్రం ప్రభుత్వాల ఆశయాలకు గండికొడుతూ ఇష్టానుసారంగా విధులు నిర్వర్తిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ ఉపాధ్యాయుల పనితీరు పరిశీలించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

నీళ్లు లేకుండా మరుగుదొడ్లు ఎలా నిర్మించారు..?

- ఆర్టీసీ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం
- రూ.లక్ష ఇచ్చా.. మరో 20 వేలు ఇవ్వనా..?
- బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పించకపోవడంపై సీరియస్

నవతెలంగాణ-కామారెడ్డి


ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్

నీటి సౌకర్యం లేకుండా బస్టాండ్‌లో మరుగుదొడ్డి ఎలా నిర్మించారని, ఎలా నిర్వహిస్తారని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆర్టీసీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కామారెడ్డి బస్టాండ్‌ను కలెక్టర్ పరిశీలించారు. గత కొద్ది రోజుల క్రితం నిర్మించిన మరుగుదొడ్లు వృథాగా ఉండడంతో ఇవి ఎందుకు ఇలా ఉన్నాయని ఆర్టీసీ అధికారులను ప్రశ్నించారు. నీటి సౌకర్యం లేక వాడకంలోకి తేలేదని చెప్పడంతో నీటి సౌకర్యం లేకుండా మరుగుదొడ్లు ఎలా నిర్మించారని మరుగుదొడ్ల నిర్మాణానికి లక్ష రూపాయలు మంజూరు చేసిన నేను నీటి సౌకర్యం కోసం పది ఇరవై వేలు ఇవ్వలేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి వరకు తనకు నివేదిక ఇవ్వాలని, ప్లంబర్‌లను పిలిపించి వెంటనే నీటి సౌకర్యం కల్పించాలని వారిని ఆదేశించారు.

చెట్ల కింద చెత్తను ఎందుకు కాలుస్తున్నారు..

కామారెడ్డి కొత్త బస్టాండ్ ప్రాంగణంలో గల చెట్ల నుంచి రాలే ఆకులుతో పాటు బస్టాండ్‌లో గల ఇతరత్రా చెత్తను చెట్ల కింద కాల్చడంతో చెట్లు దెబ్బతింటాయని అలా ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. వాటి అన్నిటినీ ఒక డబ్బాలో వేసి మున్సిపల్ వాహనం వచ్చినప్పుడు వాహనంలో వేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. వర్షాలు పడితే నీరు ఎక్కడ నిలుస్తుందని వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు నీటి సౌకర్యం కోసం త్వరలోనే ఆర్టీసీ బస్టాండులో ఫిల్టర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మరుగుదొడ్లను శుభ్రం చేయడానికి ప్రెషర్‌గన్ కొనుగోలు చేయాలని, ఈ రోజుల్లో ఎవరు కూడా మరుగుదొడ్లన శుభ్రం చేయడానికి ముందుకు రావడం లేదని కావున అధికారులే ప్రెషర్‌గన్ ఏర్పాటు చేసి దాని ద్వారా మరుగుదొడ్లను పనివారితో శుభ్రం చేయించాలన్నారు.

బస్సులు వేళకు రావట్లేదు..

బస్సులు వేళకు రావట్లేదని పలువురు ప్రయాణికులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఒకటే సారి నాలుగైదు బస్సులు వస్తున్నాయని, లేకుంటే ఒక్కటి కూడా రావడం లేదని ఫిర్యాదు చేశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బస్సులను ఎప్పటికప్పుడు ఏర్పాటు చేస్తూ పంపించాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఐకెపి డీపీఎం సుధాకర్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

వస్తువుల నాణ్యత తెలుసుకోవాలి

- బీఐఎస్‌పై అవగాహన అవసరం : అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నిత్య జీవితంలో మనం వినియోగించే వస్తువుల నాణ్యత, ప్రామాణికతను నిర్ధారించే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీ.ఐ.ఎస్) గురించి ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో బుధవారం బీ.ఐ.ఎస్ పనితీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. వస్తువుల నాణ్యతను ఎలా గుర్తించడం, నకిలీ వస్తువులను గుర్తించిన సందర్భాలలో ఎవరికి ఫిర్యాదు చేయాలి తదితర అంశాలపై కలెక్టరేట్ లోని అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. హైదరాబాద్ నుండి హాజరైన బీ.ఎస్.ఐ సంస్థ సైంటిస్ట్ సరిత బీ.ఐ.ఎస్ పనితీరును వివరిస్తూ, అధికారుల సందేహాలను నివత్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో వినియోగించే వస్తువుల నాణ్యత, మన్నికను తెలుసుకునేందుకు బీ.ఎస్.ఐ ద్వారా నిర్ధారించే అంశాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయన్నారు. కాగా, బీ.ఐ.ఎస్ కేర్ యాప్ ను వినియోగదారులు డౌన్లోడ్ చేసుకోవాలని సైంటిస్ట్ సరిత సూచించారు. దీని ద్వారా ఐ.ఎస్.ఐ మార్క్ కలిగిన ఉత్పత్తుల ప్రామాణికతను పరిశీలన చేసుకోవడంతో పాటు లైసెన్స్ గడువు, లైసెన్సుదారుని వివరాలు తదితర వాటి గురించి తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాకుండా ఏదైనా వస్తు ఉత్పత్తికి సంబంధించిన భారతీయ ప్రమాణాలు, లైసెన్సులు, ప్రయోగశాలలు వివరాలను కూడా పొందవచ్చని తెలిపారు.

బైకు కొనివ్వలేదని యువకుని ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి


నవీన్(ఫైల్)

ఇంటి పనులు అన్ని తానై చేస్తున్నానని, బైకు కొనివ్వలేదని మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఉప్పల్‌వాయిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్వాయి గ్రామానికి చెందిన ఒంటరి నవీన్ (23) గత 20 సంవత్సరాల క్రితం సదాశివనగర్ నుండి ఉప్పల్వాయి ఒంటరి భూపతిరెడ్డి ఇంటికి దత్తపుత్రునిగా వచ్చాడు. గత నాలుగు సంవత్సరాల క్రితం తల్లి చనిపోవడంతో, ఇంటి పనులన్నీ కుమారుడే చేస్తున్నాడు. ఈ క్రమంలో బైక్ కొనివ్వాలని కొద్దిరోజుల నుంచి అడుతున్నాడు. ఇంకా కొనివ్వడం లేదని తీవ్రంగా మనస్తాపానికి గురైయ్యాడు. మంగళవారం రాత్రి 9 గంటలకు తండ్రి పొలం వద్దకు కాపాల వెళ్లాడు. ఉదయం తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు పెట్టుకొని నవీన్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి భూపతి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విజయ్ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పెండ్లి కావట్లేదని వ్యక్తి బలవన్మరణం

నవతెలంగాణ-భిక్కనూర్



వివాహం కావడం లేదని తీవ్ర మనస్తాపం చెంది ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన భిక్కనూర్ మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శ్రీకాంత్‌గౌడ్ (36)కు కొన్ని రోజులకు పెండ్లి చేసేందుకు కుటుంబీకులు సంబంధాలు చూస్తున్నారు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపం చెంది మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

అదుపుతప్పి చెట్టును బైక్ ఢీకొని ఇద్దరు మృతి

నవతెలంగాణ-పిట్లం


సవై సింగ్, కిషన్ (ఫైల్)

ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన గల చెట్టుకు ఢీకొని కేతావత్ సవై సింగ్ (45), కేతావత్ కిషన్ (36) మృతిచెందారు. ఈ ఘటన మండలంలోని అన్నారం గేటు వద్ద మంగళవారం అర్ధరాత్రి వేళ చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సిద్దాపూర్ తండాకు చెందిన కేతావత్ కిషన్, కార్తీక్, కేతావత్ సవై సింగ్‌లు రూమ్‌తండాకు చెందిన సుభాష్ చెల్లెలి పెళ్లి ఉన్నందున మంగళవారము అర్ధరాత్రి దాటాక అక్కడికి వెళ్లి తిరిగి సుభాష్ బైక్ నడుపుతూ ఈ ముగ్గురిని సిద్దాపూర్ తండాలో దింపి వద్దామని వెళ్తున్నారు. బైక్‌పై నలుగురు ఉండటంతో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొంది. కేతావత్ సవై సింగ్ అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు కేతావత్ కిషన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందినట్లు వారు తెలిపారు. డ్రైవింగ్ చేస్తున్న సుభాష్‌కు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆస్పత్రికి తరలించారు. కేతావత్ కార్తీక్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. కాగా సవై సింగ్ తమ్ముడు దేవి సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గుండెపోటుతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

- రోధిస్తూ మేనత్తా మృతి

నవతెలంగాణ-సదాశివనగర్


రమేశ్(ఫైల్)

గుండెపోటుతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతిచెందగా.. ఆయన మృతదేహం వద్ద రోధిస్తూ మేనత్త ఒక్కసారిగా కుప్పకూలి మృతిచెందింది. ఈ విషాదకర ఘటన కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మల్లూపేట్‌లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మల్లుపేట్‌లో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న మంచాల రమేశ్ గుండెపోటుతో బుధవారం మృతిచెందాడు. రమేష్ మరణ వార్త తెలిగానే వారి మేనేత్త ఇంటికి చేరుకొని రోదిస్తుండగా ఆమె హఠాన్మరణం చెందారు. ఇద్దరు చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఎమ్మార్పీఎస్(టీఎస్) మండల కార్యవర్గం ఎన్నిక


ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం

నవతెలంగాణ-ఎడపల్లి

ఎమ్మార్పీఎస్(టీఎస్) మండల అధ్యక్షుడిగా టెంకటి స్వామిని మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గుండారం మోహన్ అలాగే ఎమ్మార్పీఎస్ టీఎస్. బోధన్ నియోజకవర్గ ఇన్చార్జ్ అద్దంకి లింగయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో.సామెల్. ఉషన్న సాయి లు, ఉపేందర్, పోచయ్య బాలకృష్ణ. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాపన్న నాయకత్వం వర్ధిల్లాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ నాయకులు ఈ సందర్భంగా ఈ సందర్భంగా కోరారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-ముప్కాల్



మండల కేంద్రంలోని న్యూహరిజోన్స్ పాఠశాలలో బుధవారం రోజు ఉదయం పాఠశాల ఆవరణలో 'స్పోర్ట్స్ మీట్' నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పలుక్రీడల్లో సాధించిన విజయాలను తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి గంగాధర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. చదువుతో పాటు అటు క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రత్నాకర్, ప్రిన్సిపాల్ చంద్రావిలాస్, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంజయ్య, పుష్పానాథ్ రెడ్డి, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత మహాసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఎడపల్లి

ఖమ్మంలో 3,4,5 తేదీల్లో నిర్వహించే మూడు పార్టీల ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులు, కర్షకులు, మేధావులు, విద్యార్థులు, మహిళలు హాజరై బహిరంగ విజయవంతం చేయాలని మండల నాయకులు కాశ రవి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రతినిధులందరూ తరలి వెళ్లాలని తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం


ఆనందోత్సవంలో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 500 రూపాయలకు సిలిండర్, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడంతో సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు తప్పకుండా అమలు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా డెలిగేట్ కొట్టం మనోహర్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగాధర దేశాయ్, బర్ల మధు,ఆయూబ్ మాజీ ఎంపీటీసీ సలీం తదితరులు పాల్గొన్నారు

నర్సరీల పరిశీలన


నర్సరీని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగపూర్, బషీరాబాద్ గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలను బుధవారం పంచాయతీ ప్రత్యేక అధికారులు సందర్శించి పరిశీలించారు. నాగపూర్‌లో పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, బషీరాబాద్‌లో పంచాయతీ ప్రత్యేక అధికారి, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ మైలారం గంగాధర్ నర్సరీలను సందర్శించి పరిశీలించారు. వేసవి ఎండలు ముదురుతున్నందున నర్సరీల్లో మొక్కలకు ఉదయం, సాయంత్రం నీటిని అందించాలని నర్సరీల నిర్వాహకులకు సూచించారు. షెడ్ నెట్‌లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మొక్కలు ఎండిపోతే తక్షణమే వాటి స్థానంలో కొత్త మొక్కలను ఏర్పాటు చేయాలన్నారు. లక్ష్యం మేరకు మొక్కలను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సంధ్య, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

3న పోలియో చుక్కల కార్యక్రమం

నవతెలంగాణ-ముప్కాల్

మార్చి 3న ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల వయస్సు లోపు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఈ విషయం తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, ఆరోగ్య శాఖ అధికారులు కింది స్థాయి సిబ్బందికి తెలిపారు.

కాలినడకన వేములవాడకు శివభక్తులు

నవతెలంగాణ-ముప్కాల్

వేములవాడ 'శ్రీ రాజరాజేశ్వర స్వామి' దర్శనార్థం బుధవారం వేంపల్లి శివ భక్త మాలస్వాములు దాదాపు 15 మంది వెళ్లారు. కాలినడకన వెళ్ళడం వల్ల స్వామి వారి దర్శనం రెండు రోజుల సమయం పడుతుందని అన్నారు. ప్రతి ఏటా శివ మాలలు ధరించి దైవ దర్శనం కోరకు ఇలా కాలినడకన వెళ్లడం ఆనవాయితీగా వస్తోందని స్వాములు ఈ సందర్భంగా తెలిపారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన సిఐ

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను బుధవారం రుద్రూర్ సిఐ జయేష్ రెడ్డి , ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి పరిశీలించారు మొదటి సంవత్సరం పరీక్షకు 252 మంది విద్యార్థులకు 248 మంది హాజరయ్యారు

మేరు కులస్తులను ఆదుకోవాలి



భక్తతుకారం చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న మేరుకులస్తులు

నవతెలంగాణ-కోటగిరి

టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మేరు కులస్తులు బుధవారం భక్తతుకారం చిత్రపటానికి పూలమాలలు వేసి టైలర్స్ డే జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థలు రావడంతో మేరు కులస్తుల జీవనం దుర్భరంగా మారిందని, రెడీమేడ్ బట్టల వైపు ఆదరణ పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వం మేరు కులస్తులకు ఆర్థికంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆదుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, షాజీ కిరణ్ నవీన్ సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లకు ఒకసారి వేడుకలు

- నేడు ఫిబ్రవరి 29 లీప్ డే
- పుట్టినరోజు, పెండ్లిరోజుకోసం ఎదురుచూపులు
- అరుదైన రోజు

నవతెలంగాణ-ఆర్మూర్

నాలుగేళ్లకు ఒకసారి వచ్చి లీపు సంవత్సరంలో ఫిబ్రవరి 29 అందరికీ సాధా రణ రోజే అయిన కొందరికి మాత్రం మధురాను భూతులను పంచి వెళ్తుంది. ఎందుకంటే వారు ఈరోజు కోసం నాలుగేళ్లుగా నిరీక్షిస్తూ ఉంటారు. లీఫ్ రోజున పుట్టిన వారు అరుదుగా కనిపిస్తుంటారు. వీరిని లీపర్స్ అని పిలుస్తారు. వీరికి ఈ సంవత్సరం ప్రత్యేకమైనది. ఎందుకంటే ప్రతి సంవత్సరం తమ సంతోషాన్ని వాయిదా వేస్తూ ఈసారి తమ జన్మదిన లేదా పెళ్లిరోజు వేడుక లను మూడేళ్ల తరువాత ఘనంగా జరుపుకునేందుకు ఎంతో ఉత్సాహంతో ఎదు రుచూస్తున్నారు. మరి ఈ ప్రత్యేక రోజున వారంతా ప్రత్యేకంగా వేడుకలు జరుపు కుంటారో నవతెలంగాణ వారిని పలకరించింది. ఆ విశేషాలు వారి మాటల్లోనే

ఐదవ పుట్టినరోజు..

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌కు చెందిన రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు వ్యాయామ ఉపాధ్యాయులు మంచిర్యాల సురేష్ కుమార్, సంధ్యారాణి దంపతుల కుమారుడు లలిత్ చంద్ర అందరిలాగా సంవత్సరానికి ఒకసారి కాకుండా నాలుగు సంవత్సరాలకు ఒకసారి బర్త్‌డే జరుపుకుంటాడు. 2004 ఫిబ్రవరి 29న జన్మించిన ఆయన ఇప్పటికీ 4సార్లు మాత్రమే పుట్టినరోజు జరుపుకున్నాడు. ఈ లీపు వీరుని తమ్ముడు లలిత్‌చంద్ర జనవరి 1న జన్మించడం విశేషం. ప్రతి ఏటా పుట్టినరోజు జరుపుకోలేక పోతున్న అనేకంటే అందరికంటే ప్రత్యేకంగా ఉన్నానన్న సంతోషం నాకుంది.

లలిత్ చంద్ర, పెర్కిట్..





నేడు ఒక్కటవుతున్న జంట..

పట్టణంలోని పెర్కిట్ తిరుమల గార్డెన్‌లో నేడు జరిగే మా ఏకైక కుమార్తె కీర్తి, అల్లుడు వినీత్ కుమార్ పెండ్లి కి వచ్చి వధూవరులను ఆశీర్వదించండి. ప్రత్యేక రోజున పెండ్లి జరగడం ఎప్పటికీ మర్చిపోలేము.

బట్టు నరేందర్, పుష్పలత.

మర్చిపోలేని రోజు.. పెళ్లిరోజు...

2012 ఫిబ్రవరి 29న వివాహం జరిగింది ..మాకు ఇద్దరు కుమారులు దినేష్ సాయి, మోక్షిత్ సాయి. అందరూ సంవత్సరానికి ఒకసారి పెళ్లిరోజు వేడుకలు జరుపుకుంటే మేము మాత్రం నాలుగేళ్లకు ఒకసారి పెళ్లిరోజు జరుపుకుంటాం. అందరికంటే భిన్నంగా ఉండాలని ఫిబ్రవరి 29న పెళ్లి చేసుకున్నాం. నాలుగేళ్లకు ఒకసారి వచ్చే మా పెళ్ళి రోజున ఉత్సాహంగా గడుపుతాం. లీప్ సంవత్సరం ఎవరు మర్చిపోకుండా మా బంధువులంతా శు భాకాంక్షలు తెలుపుతారు.

రాస ప్రసాద్, స్వర్ణలత,పెర్కిట్.



బాధితులకు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రమాదవశాత్తు గుడిసెలు, ఇల్లు దగ్ధమై కట్టుబట్టలతో సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు అండగా ఉంటామని ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం ఇందల్‌వాయి మండలంలోని లోలం గ్రామంలో వేకువజామున షాట్ షార్ట్యుట్‌తో ఇల్లు దగ్ధమైన బాధితులకు ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి బుధవారం పరామర్శించారు. బాధితులు సున్నం సత్తెమ్మ, సున్నం భూమయ్యకు చేరో పది వేల రూపాయల కందాల ప్రశాంత్‌కు 5 వేల రూపాయలు ఎమ్మెల్యే అందజేశారు. ప్రమాదానికి గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రమ్మ గృహాలను మొదటి విడతలో మంజూరు చేసి ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వపరంగా బాధితులకు 8 వేల రూపాయలు, 50 కిలోల బియ్యంను అందజేస్తామన్నారు. నెలకు సరిపడా పప్పు, ఉప్పు, నూనె, బియ్యం తన వంతుగా అందజేస్తామన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుట్ట గంగాధర్ ఎమ్మెల్యే దృష్టికి బాధితుల సమస్యలను తీసుకొని వచ్చారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్యారి ప్రవీణ్ గౌడ్ డి సి సి డెలిగేట్లు సుధాకర్, వెంకట్ రెడ్డి, మహిపాల్ నాయక్, బైరన్న, ఆశిష్, కోర్స మోహన్, శేఖర్, లక్ష్మణ్, గడ్డం దాస్, రవి, ఎశాల రాములు, పోలసాని శ్రీనివాస్, దశరథ్, తహసిల్దార్ వెంకట్రావు, గ్రామస్తులు ఉన్నారు.

జిల్లా స్థాయి వ్యాసరచన పోటిల్లో కృష్ణవేణి విద్యార్థినికి ద్వితీయ బహుమతి


విద్యార్థినికి బహుమతి అందజేత

నవ తెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థిని కే.రిషిత జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటిల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ తెలిపారు."జంతు సంరక్షణ వాటి పరిరక్షణ" అనే అంశం పై జిల్లా పశు వైద్య , పశు సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని సమావేశపు హాల్ లో జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్ ప్రశంసాపత్రంతో పాటు బహుమతులను అందించారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్య, పశువు సంరక్షణ శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్నాథ చారి,అసిస్టెంట్ డైరెక్టర్లు బస్వారెడ్డి,బానిక్ అహ్మద్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎంఎడ్ మూడవ సెమిస్టర్ పరీక్షలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఎంఎడ్ రెగ్యులర్ మూడవ సెమిస్టర్ పరీక్షలు రెండవ రోజు ప్రశాంతంగా జరిగాయి. బుధవారం జరిగిన పరీక్షలకు ఉదయం 36 మంది విద్యార్థులకు 35 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

పీజీ, ఇంటిగ్రేటెడ్ పరీక్షల్లో ఒకరు డీబార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల పీ.జీ. మొదటి సెమిస్టర్ (ఎంఏ, ఎం కాం, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంఎస్సి, ఎంబీఏ, ఎంసీఏ) ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల (ఏపీఈ, ఐపీసిహెచ్, ఐఎంబీఏ) 7వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు నాలుగవ రోజు ప్రశాంతంగా ముగిసాయి. బుధవారం జరిగిన పరీక్షకు ఉదయం 1911 మంది విద్యార్థులకు 1793 మంది హాజరయ్యారు. 117 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో (01)ఒకరు చూచిరాతకు పాల్పడ్డట్టు యూనివర్సిటీ అధికారులు ధ్రువీకరించారు. ఈ పీజీ పరీక్షలు తెలంగాణ వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, తెలంగాణ వర్సిటీ బిక్నూర్ సౌత్ క్యాంపస్, గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నిజామాబాద్, గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బాన్సువాడ, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆర్మూరు, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ బోధన్ సెంటర్లలో జరుగుతున్నాయని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంట చంద్రశేఖర్ తెలిపారు.

వ్యవసాయ డిగ్రీ కళాశాల మంజూరుపై హర్షం

- సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- ఎన్ఎస్‌యుఐ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ డిగ్రీ కళాశాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యాదములు తేలుపుతున్నమని యూనివర్సిటి పరిశోధక విద్యార్థి సంఘం అధ్యక్షులు డాక్టర్.పుప్పాల రవి అన్నారు. మంగళవారం వర్సిటీ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి సంఘం, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి సంఘం అధ్యక్షులు డాక్టర్ పుప్పాల రవి మాట్లాడుతూ.. గతంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు విజ్ఞప్తి మేరకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ నిజామాబాద్, నల్గొండ జిల్లాకు వ్యవసాయ డిగ్రీ కళాశాలను మంజూరు చేసినట్లు ప్రకటించారని తెలిపారు. దీనితో నిజామాబాద్ జిల్లావాసుల దశాబ్దాల కోరిక నెరవేరినట్లయిందని పేర్కొన్నారు. యూనివర్సిటీకి 50 కోట్ల నిధులు మంజూరు చేయడంతో ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి కృషి ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ ఎస్ యుఐ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాజేందర్, నిజామాబాద్ తెలంగాణ ఉద్యమకారుల సంఘ అధ్యక్షులు తర్ల లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ర్యాంకులను సాధించినప్పుడే గుర్తింపు

- ప్రధానోపాధ్యాయులు ఈ.శంకర్

నవతెలంగాణ-రెంజల్

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివినప్పుడు వారికి ఉత్తమ ర్యాంకులు వచ్చే అవకాశం ఉందని నీల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ లైపు శంకర్ అన్నారు. బుధవారం మండలంలోని నీల జిల్లా పరిషత్ పాఠశాల, కందకుర్తి పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినప్పుడే తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు గుర్తింపు వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్, కందకుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీం, ఉపాధ్యాయులు అబ్బయ్య, శ్రీనివాస్, ఆనంద్, కృష్ణారెడ్డి, గులాం హైమద్, తాహెర్, కిషోర్, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దృశ్యం

ఆకతాయికి రిమాండ్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ మండలంలోని చంద్రశేఖర్ కాలనీకి చెందిన తెల్లవొళ్ళ నరేంద్ర (22) కూలి. మంగళవారం మద్యం సేవించి మత్తులో చంద్రశేఖర్ కాలనీలో ఉన్న కుమార్ గల్లీ పాఠశాలలోకి ప్రవేశించి పిల్లలను, ఉపాధ్యాయులను తిట్టాడు. అందుకు ఆయనపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశ పెట్టారు. జడ్జి నాలుగు రోజుల రిమాండ్‌కు పంపారు.

రికార్డులు పరిశీలన

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

శిక్షణలో ఉన్న ఐఏఎస్ అధికారి కిరణ్మయి గుండారం గ్రామపంచాయతీని బుధవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించడంతోపాటు, ఇల్లు టాక్స్ రికార్డులు, ఈసీజీ రికార్డ్ ఏ విధంగా ఉంటాయి తదితర విషయాలను తెలుసుకున్నారు అనంతరం నర్సరీ, పార్కును సందర్శించారు. ఆమెతోపాటు డివిజన్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీఓ మధురిమ, గుండారం పంచాయతీ సెక్రటరీ సుధాకర్ తదితరులున్నారు.


మాట్లాడుతున్న ఐఏఎస్ అధికారి కిరణ్మయి

ఇంటి పన్నుల వసూలు


ఇంటి పన్ను వసూలు చేస్తున్న అధికారి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బాగేపల్లి గ్రామంలో బుధవారం ఇంటి పన్నుల వసూళ్ల కోసం గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ సిబ్బందితో వెళ్లి పన్నులు వసూలు చేశారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ఇంటి పన్నులను, కులాయి పన్నులను చెల్లించి గ్రామం అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి జాజు శ్రీకాంత్, కారోబార్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సిరికొండ

మండలం లోని తాళ్ళ రామడుగు గ్రామ రామాలయంలో 8 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటి శాశ్వత చైర్మన్ బచ్చు పురుశోత్తం దంపతులు సీత రాముల వారికి అభిషేకం, యజ్ఞం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
3
గురువారం | ఫిబ్రవరి 29, 2024 | www.navatelangana.com

ఎంపీడీవోకు సన్మానం


ఎంపిడివోను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని బస్వాపూర్ మాజీ సర్పంచ్ రవిశంకర్ పటేల్ జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్‌ను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కలిసి శాలువా, గాంధీటోపీ పెట్టి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ.. మండల ప్రజలకు అందుబాటులో ఉండి పేద ప్రజలకు ప్రభుత్వ సహాయం అందేవిధంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం


సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్‌ను జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు వీక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘురాజ్ కృష్ణవేణి మానస సిఆర్పి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా నేర విచారణ

- పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించాలి
- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి
- నేర స్వభావం కలిగిన వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలి
- సమీక్షలో జిల్లా ఎస్పీ సింధు శర్మ


రివార్డు అందజేస్తున్న ఎస్పీ

నవతెలంగాణ-కామారెడ్డి

నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్థవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ పోలీస్ అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో మిస్సింగ్ అయన మహిళలు, చిన్న పిల్లలు కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని ట్రేస్ అవుట్ చేయాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయినా గుట్కా రవాణా, గంజాయి, పేకాట, అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ మార్గాల ద్వారా అధిక వడ్డీలు ద్వారా అమాయక ప్రజల నుంచి డబ్బులు వాసులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నేర స్వభావం కలిగిన వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహన తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచాలని వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.

విధులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని గుర్తించి వారికి ఎస్పీ అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీ అఫ్సర్, రవీందర్ సింగ్, ఆఫీస్ సూపరింటెండెంట్, శివ, జూనియర్ అసిస్టెంట్, ప్రభాకర్‌రెడ్డి, ఏఎస్ఐ, శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్, పి.కరుణాకర్, ఏ.విశ్వనాథం, ఎం.రాజు, పోలీస్ కానిస్టేబులు కామారెడ్డి టౌన్ పోలీస్‌స్టేషన్, రాజు, కానిస్టేబుల్ లింగంపేట్, సాయగౌడ్, హెడ్ కానిస్టేబుల్, బుచ్చయ్య, కానిస్టేబుల్ పిట్లం పోలీస్‌స్టేషన్, గంగాధర్, అశోక్, కానిస్టేబుళ్లు బాన్సువాడ పోలీస్‌స్టేషన్ రవికుమార్ హెడ్ కానిస్టేబుల్, సంజీవులు కానిస్టేబుల్ గాంధారి, జి.సాయన్న హెడ్‌కానిస్టేబుల్ మద్నూర్, మురళి హెడ్ కానిస్టేబుల్, రవీందర్ కానిస్టేబుల్ పెద్ద కొడంగల్ పోలీస్ స్టేషన్, సంజీవ్ కానిస్టేబుల్ దోమకొండ, గణేష్ కానిస్టేబుల్ బిక్నూర్, నర్సింలు కానిస్టేబుల్ మాచారెడ్డి, రాములు కానిస్టేబుల్ బీబీపేట్, విక్రమ్‌రెడ్డి హెడ్ కానిస్టేబుల్ బిచ్కుంద పోలీస్‌స్టేషన్, ఉస్మాన్ ఎస్సై, రాజేశ్వర్ ఏఎస్ఐ, సిసిఎస్ సిబ్బంది తదితరులకు అవార్డులతో పాటు అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే.నరసింహారెడ్డి, డిఎస్పిలు డి.నాగేశ్వరరావు, శ్రీనివాస్, టి.సత్యనారాయణ, మధన్‌లాల్ (డిసిఆర్‌బి), ఎస్బి ఇన్‌స్పెక్టర్ ఎం జార్జ్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ రవీంధర్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ కుమారుని వివాహానికి పలువురు హాజరు


ఎంపీపీ కుమారుని వివాహానికి హాజరైన పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

బిబిపేట్ మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) పసులాది బాలమణి కుమారుడు గణేష్ వివాహ వేడుక బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. నూతన వధూవరులను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆశీర్వదించారు. ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్య గారి సుభాష్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, పరికి ప్రేమ్ కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కప్పెర రవీందర్‌రెడ్డి, మండల మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ వాసవి హై స్కూల్ వార్షికోత్సవాలు



నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని మైత్రి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం శ్రీ వాసవి హై స్కూల్ వార్షికోత్సవాలు పాఠశాల కరస్పాండెంట్ ఉమాకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినిలు నిర్వహించిన ఆటపాట సంస్కృతి కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. చదువుల పట్ల విద్యార్థిని విద్యార్థులకు మేధావులు అవగాహన కల్పించారు. విద్య పట్ల పట్టుదల ఎలా ఉండాలి ప్రత్యేక శ్రద్ధ ఎలా చూపాలి అనే విషయాలపై మేధావులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చక్కగా అవగాహన కల్పిస్తూ బోధించారు. ఈ పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు వార్షికోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శ్రీ వాసవి విద్యా హై స్కూల్ విద్యా బోధన పట్ల తల్లిదండ్రులు ఆకర్షితులయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం


తహసీల్దార్‌ని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్‌లు వైస్ ఎంపిపి ఉమాకాంత్ దేశాయి ఆద్వర్యంలో జుక్కల్ తహసీల్దార్ హిమబిందును శాలువాతో సన్మానించింది. ఈ సందర్భంగా తహసీల్దార్ హిమబిందు మాట్లాడుతూ.. మారుమూల గ్రామీణ పేద ప్రజలకు సేవా చేసే భాగం కలిగిందని, ఖచ్చితంగ సమస్యలను పరిష్కరించి సేవ చేసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పడంపల్లి గణేష్, కౌలాస్ గొల్ల హన్మండ్లు, మాదాపూర్ దినేష్, నాయకులు నేశ్వర్, శివరాజ్ దేశాయి, ఆర్ఐ రామ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా రమేశ్

నవతెలంగాణ-దోమకొండ


ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న రమేష్

దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా ఐ. రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి జిల్లాలోని కామన్ పూరు మండలం నుండి దోమకొండ మండలానికి బదిలీ పై వచ్చినట్టు తెలిపారు. ఇప్పటివరకు ఇంచార్జ్ ఎంపీడీవో గా విధులు నిర్వహించిన ఎంపీవో ఏ.తిరుపతి నూతన ఎంపీడీవోకు బాధ్యతలు అందజేశారు. మండల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఎంపీడీఓ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఎంపీవో తిరుపతి , అధికారులు యుగంధర్ సిబ్బంది పాల్గొన్నారు.

మొగి నివారణకు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-రాజంపేట్


పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

రైతుల పొలాల్లో మొక్కజొన్నకు మొగి సోకకకుండా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుప్రజ్యోతి అన్నారు. మండలంలోని అర్గొండ, కొండాపూర్, సిద్దాపూర్ గ్రామాల్లో బుధవారం పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రధానంగా యాసంగి సీజన్లో వరి, మొక్కజొన్న, శనగ, కూరగాయ పంటలను ప్రధానంగా సాగు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా వరి పంటలో అక్కడక్కడ మోగి పురుగు (కాండం తోల్చు పురుగు) గమనించడం జరిగిందని, మోగి పురుగు గమనించిన వెంటనే కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఒక ఎకరానికి 8-10 కిలోలు లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 7-8 కిలోలు ఇసుకలో సమనంగా కలిపి సాయంత్రం వేళల్లో చల్లుకోవాలని, పురుగు ఉదృతి ఎక్కువగా ఉంటే కార్టప్ హైడ్రోక్లోరైడ్ (50శాతం) అనే మందును 2 గ్రా. ఒక లీటర్ నీటికి కలిపి పొలం అంతా సమానంగా పిచికారి చేయాలని సూచించారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలన


పనులను పరిశీలిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని పెద్దతడగూరు గ్రామంలో ఐదు లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నట్టు నాయకులు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం పనులను బుధవారం ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ రాజు, ఈరన్న, ఇతరులు కలిసి పరిశీలించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాల అమలు పరుస్తూ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని ఆ నాయకులు తెలిపారు.

ఎంపీపీ ఎన్నికపై స్టే..


మాట్లాడుతున్న ఎంపీపీ రాజ్‌దాస్

- రాజ్‌దాస్‌ను వెంటాడుతున్న అదృష్టం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ ఎంపీపీ ఎన్నిక బుధవారం నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేయగా.. మంగళవారం హైకోర్టు స్టే ఆర్డర్ ఇవ్వడంతో ఎన్నికల నిలిచిపోయింది. నాలుగున్నరేండ్లుగా ఎంపీపీగా కొనసాగుతున్న దివిటి రాజ్‌దాస్.. మరికొన్ని రోజుల పాటు ఎంపీపీగా పని చేయనను న్నారు. ఆయనకు అదృష్టం వెంటాడుతోం దని స్థానిక నాయకులు పేర్కొనడం గమనార్హం.

ఈ నేపథ్యంలో 2019 ఎన్నికల్లో తాండూర్ ఎంపీటీసీ బరిలో నిలవగా కేవలం 16 ఓట్లతో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన దివిటి రాజదాస్‌కు అదృష్టం వెంటాడుతుంది. 2019 మేలో నాగిరెడ్డిపేట మండలంలో పది ఎంపిటిసి స్థానాలకు గాను ఐదు స్థానాలు కాంగ్రెస్ పార్టీ రెండు స్థానాలు బీఆర్ఎస్ పార్టీ మూడు స్థానాలు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి జనరల్ మహిళలకు రిజర్వ్ కావడంతో కాంగ్రెస్ నుండి గెలుపొందిన ఇద్దరు మహిళా ఎంపిటిసిలు నాగిరెడ్డిపేట్ ఎంపీపీ పదవి ఆశించారు. ఈ క్రమంలో పోచారం ఎంపీటీసీ సభ్యురాలు వినీత కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలవగా అదే పార్టీ తరపున గెలుపొందిన ధర్మారెడ్డి ఎంపిటిసి కృష్ణవేణి కూడా పోటీకి సిద్ధమైయ్యారు. ఎన్నికల్లో ఇద్దరికీ తలా ఐదు ఓట్లు చొప్పున వచ్చాయి. ఇద్దరికీ సమానంగా ఓట్లు రావడంతో అధికారులు డ్రా తీయగా.. డ్రాలో కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థి కృష్ణవేణికి అదృష్టం వరించింది. దీంతో వైస్ ఎంపీపీ పదవికి తాండూర్ ఎంపీటీసీ సభ్యుడు రాజు దాస్‌తో పాటు చినుర్ ఎంపీటీసీ సభ్యురాలు గుర్రాల సుశీల పోటీపడ్డారు. వీరికి కూడా సమానంగా ఓట్లు రావడంతో డ్రా తీయగా వైస్ ఎంపీపీగా రాజుదాస్ ఎన్నికైయ్యారు.

పార్టీ నిర్ణయం వ్యతిరేకించారని

కృష్ణవేణి ఎంపీపీ ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకించడంతోపాటు ధిక్కరించడంపై కాంగ్రెస్ నేతలు కృష్ణవేణి పై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరపగా విప్ అందలేదని విప్ తీసుకున్నట్లు చేసిన సంతకం తనది కాదని ఆమె పేర్కొనడంతో అధికారులు ఆమె సంతకం ఎవరిదో తేల్చేందుకు ఫోరెన్సిక్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంతకం ఆమెదే అని నిర్ధారణ కావడంతో ఎంపీటీసీగా కృష్ణవేణిని అనహరతగా ప్రకటించారు. దీంతో కేవలం నెల రోజులపాటు ఎంపీపీగా కొనసాగిన కృష్ణవేణిని అనర్హురాలిగా అధికారులు ప్రకటించారు. వైస్ ఎంపీపీగా ఉన్న రాజు దాస్ ఇంచార్జ్ ఎంపీపీగా గత నాలుగున్నర సంవత్సరాలుగా విధలు నిర్వర్తించారు.

తాజాగా మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల కమిషనర్ జీవో విడుదల చేయడం జరిగింది. ఈనెల 28న అధ్యక్ష ఎన్నిక నిర్వహించాల్సి ఉండగా ఇన్చార్జ్ ఎంపీపీ రాజుదాస్ కోర్టును ఆశ్ర యించారు. ఎంపీటీసీ ఎన్నిక నిర్వహించినది ఖాళీగా ఉన్న రాఘవపల్లి స్థానం భర్తీ చేయనిది ఎంపీపీ ఎన్నిక ఎలా నిర్వహిస్తారని పిటిషన్ దాఖలు చేయడంతో విచారణ నిర్వహించిన హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసింది. తద్వారా మరోసారి రాజదాసు కు ఎంపీపీగా కొనసాగే అదృష్టం వరించింది.

మరికొన్ని రోజులు సేవచేసే అవకాశం

ఎంపిపి రాజ్‌దాస్

నాగిరెడ్డిపేట మండల ప్రజలకు ఇంకా నాలుగు నెలల పాటు సేవ చేసుకునే అవకాశం దొరికిందని ఎంపీపీ రాజదాస్ అన్నారు. ఎంపిపి ఎన్నిక చేపట్టేందుకు ఉత్తర్వులు జారీ కాగా మంగళవారం హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.

ఈ విషయంపై ఎన్నికల నిర్వహణ అధికారి వీరస్వామిని వివరణ కోరగా.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్.. నాగిరెడ్డిపేట్ ఎంపీపీ ఎన్నికపై స్టేట్ అవడంతో ఎంపీపీగా రాజదాస్ కొనసాగుతారని ఆయన పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వడంతో నేడు జరగాల్సిన ఎంపీపీ ఎన్నిక వాయిదా పడినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీరస్వామి తెలిపారు.

గ్యారెంటీల అమలు పట్ల హర్షం


సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

- సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-మద్నూర్/జుక్కల్/నిజాంసాగర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా మరో రెండు గ్యారెంటీలను అమలు చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పలు మండలాల్లో బుధవారం సీఎం, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

మద్నూర్ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపంలో సీఎం రేవంత్‌రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మికాంతారావు చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలు అమలు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మద్నూర్ మండల కాంగ్రెస్ నాయకులు, జి.సాహెబ్‌రావు, హనుమాన్లు, స్వామి ధరాస్, సాయిలు, వట్నాల రమేష్, సచిన్ బాలు, యాదవ్ సంగమేశ్వర్, రాం పటేల్, తాజా మాజీ సర్పంచ్ సంతోష పటేల్ తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మికాంత్‌రావ్ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. వినోద్, రమేష్ దేశాయి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియాగాంధీ ఇచ్చిన హమీని నిలబెట్టి మహిళలకు ప్రాదాన్యత కల్పించి ఐదువందల గ్యాస్ సిలెండర్, రెండు వందల యూనిట్ ల ఉచిత జీరో కరెంట్ మంగళవారం ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి లక్ష్మన్ పటేల్, మాజీ సర్పంచులు లక్షెట్టి సాయిలు, గౌళే యాదవ్, వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున వచ్చిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ : మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో యువజన పార్టీ మండల అధ్యక్షులు మల్లయ్యగారి ఆకాశ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఖలీక్, భాస్కర్‌రెడ్డి, సాయాగౌడ్, తోటరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి ప్రశంసాపత్రం

నవతెలంగాణ-కామారెడ్డి


ప్రశంసా పత్రం అందజేత

5వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్ పోటీలలో జిల్లా పోలీస్ సాయుధ దళ రిజర్వ్ ఎస్ఐ యం. చంద్రశేఖర్ గౌడ్ పాల్గొని గోల్డ్ పతకం సాధించడంతో ఆయనను బుధవారం ఎస్పీ సింధు శర్మ అభినందించి ప్రశంసాపత్రం అందజేవారు. రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీలలో కామారెడ్డి జిల్లా తరపున 400 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి బంగారు పతకం సాధించి ,5వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనాడని, ఈ నెల తేదీ: 08.02.2024 నుండి 11.02.2024 వరకు జిహెచ్ఎంసి బాలయోగి స్టేడియం గచ్చిబౌలి, హైదరాబాద్ లో నిర్వహించిన 5వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్ పోటీలలో తెలంగాణా రాష్టం తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరచి జాతీయ స్థాయిలో బంగారు పతకం సాదించి మే నెలలో శ్రీలంకలో జరగబోయే అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు దేశం తరపున పాల్గొనడానికి ఎంపికవడం జిల్లా, రాష్ట్ర పోలీస్ శాఖకు గర్వకారణమని అన్నారు. ఇక ముందు ముందు క్రీడా పోటీలలో పాల్గొని మరెన్నో పతకాలు సాదించి జిల్లా రాష్ట్ర పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. అలాగే జిల్లా పోలీస్ శాఖ క్రీడాకారులకు క్రీడా పోటీలలో పాల్గొని పతకాలు సాదించడానికి అన్నీ సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ కే. నరసింహారెడ్డి, డిఎస్పిలు డి. నాగేశ్వరరావు , శ్రీనివాస్, టి. సత్యనారాయణ, మధన్ లాల్ (డిసిఆర్‌బి) , ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం జార్జ్, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ రవీంధర్ , ఆర్ఐలు కృష్ణ, సుభాష్,సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

టైలర్స్ డే వేడుకలు


టైలర్స్ డే వేడుకలను నిర్వహించిన మేరు సంఘ సభ్యులు

నవతెలంగాణ-మాచారెడ్డి

మండల కేంద్రంలో మేరు సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా మాచారెడ్డి మండల అధ్యక్షులు నర్సింలు, కోశాధికారి నితీష్ ఆధ్వర్యంలో మేరు కులస్తులు టైలర్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నర్సింలు మాట్లాడుతూ.. మేరు కులస్తులు సమాజంలో కుట్టు పని మీద ఆధారపడి వస్త్రానికి చక్కని ఆకారాన్ని ఇచ్చి మానవునికి శరీర సౌష్టవానికి ఇనుమడింపే విధంగా దుస్తులు కుడుతున్న మేరు కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ.. మండలంలో మేరు కులస్తులు అధికంగా ఉన్నారని, కానీ మేము ఏదైనా ఫంక్షన్‌లు, పెళ్లిళ్లు, ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించుకోడానికి కమ్యూనిటీ భవనము లేదన్నారు. ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే కటిపల్లి వెంకటరమణరెడ్డి, ప్రభుత్వం ముఖ్య సలహాదారు షబ్బీర్ అలీ తమ కులంపై దయ తలచి మాకు భవనం నిర్మాణం కోసం భూమిని కేటాయింప చేసి న్యాయం చేయవలసినదిగా కోరారు. కార్యక్రమంలో ప్రధాన సలహాదారుడు అందోల్ బిక్షపతి, పోలేపల్లి లక్ష్మణ్, పోలేపల్లి నరేష్, సంజీవ్, నర్సింలు, రాజు, కృష్ణ, సత్యం, ఈశ్వర్, దిలీప్, రాకేష్, స్వామి తదితర మేరు కులస్తులు పాల్గొన్నారు.

పరీక్షలు సజావుగా నడిచేలా ఏర్పాట్లు

- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, అధికారులు


పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమైయ్యాయి. తొలిరోజు ఇంటర్ ప్రథమసంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా సాగాయి. కామారెడ్డి పట్టణంలోని శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోని వసతులు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అధికారులను అడిగారు. పరీక్షలు సజావుగా నడిచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇలాంటి మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని నిర్వాహకులకు తెలిపారు. రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మద్నూర్ : మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలలో భాగంగా బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం మొదటిరోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు, నలుగురు విద్యార్థులు పరీక్షలకు గైరాజర్ అయినట్లు పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ గంగాధర్ విలేకరులకు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం మొదటి రోజు 129 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా, 125 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు.

రామారెడ్డి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 179 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 175 మంది విద్యార్థులు హాజరై, నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో, నిర్వహించాలని పరీక్షా కేంద్ర అధికారులకు సూచించారు. ఆయన వెంట రెవిన్యూ అధికారులు లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ మధు శ్రీ వాత్సవ ఉన్నారు.

లింగంపేట్ : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు 233 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 12 మంది విద్యార్థులు విద్యార్థు గైరాజరయ్యారైనట్టు ప్రిన్సిపల్ నరేందర్ తెలిపారు.

సదాశివనగర్ : మొదటి సంవత్సరం పరీక్షలకు 280 మంది విద్యార్థులకు గాను 274 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆరుగురు విద్యార్థులు గైరాజరయ్యారు. ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం డెక్ మెంబర్స్ శ్రీనాథ్ నాగేశ్వరయ్య ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. కళాశాల చీఫ్ సూపరిండెంట్ ఎల్ ప్రతాప్ కిరణ్, డిపార్ట్మెంటల్ అధికారి బి రాజా గౌడ్ ఉన్నారు.

అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వస్తాం

- విజయ సంకల్ప యాత్రలో ఎంపీ అరవింద్

నవతెలంగాణ-రెంజల్



మాట్లాడుతున్న ఎంపీ

బీజెపి పార్టీ తలపెట్టిన విజయసంకల్పయాత్ర బుధవారం సాయంత్రం సాంటాపూర్ చౌరస్తాకు చేరుకుంది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ 80 లక్షల మంది నిరుపేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేసిన ఘనత మోడీకి దక్కిందని స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తిరిగి బిజెపి ప్రభుత్వం అధికారంలోని వస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, పల్లె గంగారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు గోపికష్ణ, ఎంపీపీ రజనీ కషోర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, మండల ఉపాధ్యక్షులు ఖ్యాతం యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి సీఎం రేవంత్ రెడ్డి

- సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-వర్ని



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని నేటి సంక్షేమ పథకాలే నిదర్శనం అని మండల అధ్యక్షులు సురేష్ బాబా తెలిపారు. 500 రూపాయలు గ్యాస్, 200 యూనిట్ల కరెంట్ ఉచిత పథకాలు అమలు చేయటంతో వర్ని సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ డా.రాజారెడ్డి, సీనియర్ నాయకులు గంగప్రసాద్, గంగప్ప, శంకర్, శనిగరం కిసాన్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూగజీవాల సంరక్షణకు కృషి చేయాలి

- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మూగ జీవాల పట్ల ప్రతిఒక్కరు ప్రేమపూర్వకంగా వ్యవహరిస్తూ, వాటి సంక్షేమానికి తమవంతు బాధ్యతగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం అదనపు కలెక్టర్ నేతృత్వంలో జిల్లా జంతు సంరక్షణ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జంతువుల సంరక్షణ కోసం కమిటీ చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. జంతు ప్రేమికులు వాటి సంరక్షణ చర్యల కోసం జిల్లా కమిటీకి విరాళాలు అందించవచ్చని తెలిపారు. విరాళాలు అందించదల్చిన వారు పశుసంవర్ధక శాఖ కార్యాలయ అధికారులను సంప్రదించాలని సూచించారు. కుక్కల బెడద వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని, పలు సందర్భాల్లో కుక్కల దాడి ఘటనలు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ పట్టణాలలో, గ్రామ పంచాయతీల పరిధిలో కుక్కల సంతతిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులు, వీధులలో పశువులను విడిచిపెడుతుండడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. పశువుల యజమానులు, వాటి పెంపకందారులు పశువులను రోడ్లపై వదలకూడదని హితవు పలికారు. రోడ్లపై సంచరించే పశువుల సంరక్షణకు కోసం ప్రత్యేకంగా సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాల బహూకరణ

జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో నెగ్గిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ప్రశంసా పత్రాలు, మెమొంటోలను బహూకరించారు. విద్యార్థినీ విద్యార్థులు జంతు సంక్షేమం పట్ల అవగాహన పెంపొందించుకొని ఇతరులకు కూడా తెలియజేస్తూ మూగజీవాల పట్ల ప్రేమ, దయ కలిగి ఉండాలని సూచించినారు. కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వి.జగన్నాథ చారి, సహాయ సంచాలకులు డాక్టర్ బలీగ్ అహ్మద్, డాక్టర్ బసవ రెడ్డి, జిల్లా జంతు సంక్షేమ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

బోరువేయించిన కౌన్సిలర్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి 9వ వార్డులో బుధవారం స్థానిక కౌన్సిలర్ కోన పత్రి కవిత కాశీరాం సొంత డబ్బులతో బోరు వేయించి మోటార్ బిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి దశ్య స్థానిక కాలనీవాసుల ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని బోరు వేయించినట్టు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు నరేష్, సుమన్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు..

మేరు సంఘం ఆధ్వర్యంలో సీనియర్లకు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

టైలర్స్ డే సందర్భంగా పట్టణంలోని మేరు సంఘ భవనంలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సీనియర్లకు సన్మానం చేశారు. ఈసందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను నూతన కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టురు వినోద్, పట్టణ అధ్యక్షులు రవినాథ్, సెక్రెటరీ లక్ష్మణ్, ట్రెజరర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్‌లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు భరత్‌చంద్ర మల్లయ్య, సెక్రెటరీ విద్య ప్రవీణ్ పవార్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రైవేట్ పాఠశాలలు చురుకుగా పాల్గొని తమవంతు సహకారం అందించాలని అన్నారు. పేదవారికి సాధ్యమయినంత సహాయం అందివ్వాలని, విద్యావంతులు ఆర్మూర్ అభివద్ధికి పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి స్కాలర్స్ వేణు, కాంతి గంగారెడ్డి, మానస గణేష్, విద్య గోపీకష్ణ, నలంద సాగర్, పోల్కం శ్రీనివాస్, లిల్లీపుట్ రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో బుధవారం ఓ వివాహిత అనుమానస్పదంగా మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఎస్సై గోపి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ధర్మాయి లావణ్య (32) వివహిత బుధవారం రోజు ఉదయం అనుమానస్పదంగా ఇంట్లో చీర సహాయంతో ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందిందనీ తెలిపారు. ఆమె భర్త ధర్మాయి రాజేందర్, అత్తా మామ, ఆడపడుచు వేధింపులు భరించలేక ఈ ఘటనకు పాల్పడిందా లేకా ఒంటిపై గాయాలు ఉండటంతో భర్త, అత్త, మామ కలిసి చంపారని బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్‌కు తరలించినట్టు ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై మతురాలి తండ్రి అంబటి సాయన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతురాలి భర్త, అత్త, మామను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నమని ఎస్సైకే తెలిపారు.

వికలాంగుడికి చేయూత



వికలాంగుడికి నిత్యావసర సరుకులు అందజేత

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రానికి చెందిన చెంచులింబాద్రి అనే వికలాంగుడికి నా కలం అక్షర సత్యం ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సరుకులను అందజేశారు. లింబాద్రి కొన్ని రోజులుగా అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ ఇద్దరు కుమారులతోజీవనం సాగిస్తున్నారు. ఈ విషయాన్ని మెప్మా రిసోర్స్ పర్సన్, అంకం జ్యోతి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు బద్రి జలజ సమాచారం అందించి సహకారం చెయ్యాలని కోరారు. వెంటనే స్పందించిన నా కలం అక్షర సత్యం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆదేశాలమేరకు లింబద్రి కుటుంబానికి మెండోరా యంపీటీసీ ఆరే రవీందర్ నిత్యావసర వస్తువులను అందించారు. ఇంకా ఎవరైనా ఆపదలో ఉంటే ఆదుకుంటామని అన్నారు. లింబద్రి కుటుంబానికి ప్రతి నెల నిత్యావసర వస్తువులు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బద్రీ జలజా,వాల్గొట్ బాబురావు, వాల్గోట్ భాస్కర్, కుంట రాజేశ్వర్.

ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీకి యత్నం

నవతెలంగాణ-నవీపేట్



ఏటీఎంను పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఎర్ర సాయన్న దుకాణం ఎదురుగా గల ఎస్బిఐ ఏటిఎంలో బుధవారం తెల్లవారుజామున చోరీకి యత్నించారు. నార్త్ రూరల్ సిఐ సతీష్, ఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం ఉదయం 4:30 సమయంలో గుర్తుతెలియని ఇద్దరు దుండగులు ఏటీఎంలోకి చొరబడి చోరీకి యత్నించారు. సిస్టం అలారం ఆధారంగా పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన ఏటీఎం దగ్గరికి వెళ్లి చూడగా ఎవరు కనిపించలేదు. ఎటువంటి నగదు చోరీకి గురి కాకపోవడంతో క్లూస్ టీం ను పిలిపించి విచారణ చేపట్టారు. బ్యాంకు సిబ్బంది ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-బాల్కొండ/నవీపేట్/మాక్లూర్/డిచ్‌పల్లి

రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. బాల్కొండ మండల పరిధిలోని రెండు కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. ఒక్క నిమిషం ఆలస్య నిబంధనతో పరీక్షకు అనుమతి నిరాకరణ ఉండడంతో ఉదయం 8 గంటల నుంచే విద్యార్థులు ఉరుకుల పరుగుల మీద పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యాధికారులు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించారు. మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో 297 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 19 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 271 మంది విద్యార్థులు హాజరు కాగా 4 గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని చీఫ్ సూపరింటెండెంట్లు గంగారాం, శంకర్ తెలిపారు.

ఇంటర్‌లో ఒకరు డిబార్



హాల్‌టికెట్ నెంబర్‌ను చూస్తున్న విద్యార్థులు

నవీపేట్ : మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలలో మొదటి రోజు బుధవారం ఒక విద్యార్థి డిబార్ అయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలకు 448 మంది హాజరు కావాల్సి ఉండగా 430 మంది విద్యార్థులు హాజరుకాగా 18 మంది గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపల్ నవీన్ కుమార్ తెలిపారు. మాల్ ప్రాక్టీస్‌కు ప్రయత్నించగా ఒక విద్యార్థిని డిబార్ చేసినట్లు తెలిపారు. మాల్ ప్రాక్టీస్‌కు చేయొద్దని తెలిపారు.

ఐదుగురు గైర్హాజరు

మాక్లూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ డి. శివకుమార్ బుధవారం తెలిపారు. ఇంటర్ మొదట సంవత్సరం తెలుగు, హిందీ, సాంస్కృత్, అరబిక్, జీఎఫ్సి ఒకేషనల్ పరిక్షలకు మొత్తం 207 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 202 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని డిపార్ట్మెంట్ అధికారి అరుణాచలం పరిశీలించారు.

డిచ్‌పల్లి : ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షల్లో మండలంలోని నాలుగు సెంటర్ లలో ఎలాంటి మాస్ కాపి జరగలేదని అధికారులు తెలిపారు. పలు సెంటర్లను స్క్వాడ్ బందాలు, తహసిల్దార్ ప్రభాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

నేషనల్ ఫిజికల్ సైన్స్ టీచర్ ట్రైనింగ్‌కు

ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపిక

- ఏర్గట్ల నుంచి రాజశేఖర్

నవతెలంగాణ-ఏర్గట్ల/కంఠేశ్వర్



ముద్దు క్రిష్ణ



రాజశేఖర్



శ్రీ పాద్

గుజరాత్‌లోని ఐఐటీ గాంధీనగర్‌లో ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 3 వరకు జరగనున్న సెంటర్ ఫర్ క్రియేటివ్ లెర్నింగ్ నేషనల్ లెవల్ ఫిజికల్ సైన్స్ టీచర్ ట్రెయినింగ్ క్యాంప్‌కు ఏర్గట్ల ఫిజికల్ సైన్స్ టీచర్ జి.రాజశేఖర్, జడ్‌పీహెచ్‌ఎస్ గుండారం ఫిజికల్‌సైన్స్ ఉపాధ్యాయులు శ్రీపాద్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ... గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చదవుచున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభ్యాస అనుభవాన్ని పెంపొందించడం కోసం ఎంపిక జరిగిందని అన్నారు. జిల్లా నుండి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేశారని డీఈఓ దుర్గాప్రసాద్ తెలిపారు.

కంఠేశ్వర్ : గుజరాత్‌లోని ఐఐటీ-గాంధీనగర్‌లో ఫిబ్రవరి 28 నుంచి మార్చి నెల 3 వరకు జరగనున్న సెంటర్ ఫర్ క్రియేటివ్ లెర్నింగ్ నేషనల్ లెవల్ ఫిజికల్ సైన్స్ టీచర్ ట్రైనింగ్ క్యాంపుకు నిజామాబాద్ జిల్లా దుబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ టీచర్ సిహెచ్.ముద్దుకృష్ణ ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించడానికి 100 మంది ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులను మాస్టర్ ట్రైనర్‌లుగా గుర్తించారని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌ల ప్రాథమిక లక్ష్యం రిసోర్స్ గ్రూప్ టీచర్లు, మాస్టర్ ట్రైనర్ల సామర్థ్యాలను పెంపొందించడానికేనని అన్నారు. ఇటీవల 2024 జనవరి నెలలో హర్యానా ఫరీదబాద్‌లో జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ లో జిల్లా తరపున పాల్గొన్న ఏకైక ఉపాధ్యాయుడు. ఆస్పిరింగ్ ఇండియా - నేషనల్ సైన్స్ టీచర్ వర్క్స్ షాప్‌లో పాల్గొన్నారు.

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కొయెడి నర్సింలు అన్నారు. బుధవారం డిచ్ పల్లి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మారం (బి) లో సైన్స్‌డే సందర్భంగా మండలస్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలను 8,9,10 తరగతి విద్యార్థులకు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కోయెడి నర్సింలు పాల్గొని మాట్లాడుతూ.. మూఢనమ్మకాలు పోగొట్టడానికి జనవిజ్ఞాన కృషి అవసరమన్నారు. బర్దిపూర్ సహకార సొసైటీ చైర్మన్ కొసరాజ రామకృష్ణ మాట్లాడుతూ దేశాభివృద్ధికి సైన్స్ విశేష కృషి చేస్తుందని అన్నారు. జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ తలారి సాయన్న మాట్లాడుతూ శాస్త్ర వేత్తలు సమాజ శ్రేయస్సు కొరకు వారు జీవితాలను ధార పోశారని, విద్యార్థులు శాస్త్ర వేత్తల కషిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శాల ప్రధానో పాధ్యాయురాలు సంధ్యా నాయక్, ఉపాధ్యాయులు మామూర్, మండల కన్వీనర్ -బోడ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్ను అతిథులు సందర్శించి విద్యార్థులను ప్రశంశించారు. అంతకుముందు విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. 'శాస్త్రీయ దక్పథం - నేటి అవసరం' లో రిశ్వంత్, అక్షర, శ్రీజ మొదటి, రెండవ, మూడవ బహుమతులను అందచేశారు. ఉపన్యాస పోటీలో మొదటి శ్రీజ, ద్వతీయ అక్షర, తతీయ మానస ఉన్నారు.



బహుమతులను అందజేస్తున్న పలువురు

ప్రతిభతోనే ఉద్యోగ అవకాశం

. నవతెలంగాణ-బోధన్

ఉన్నత విద్య, ప్రతిభ కలిగిన వారికి తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని, కావున యువతీ, యువకులు ఉన్నత చదువుతోపాటు శిక్షణలో నైపుణ్యాన్ని కలిగి ఉండాలని మాజీ ఎంపీపీ గంగాశంకర్ అన్నారు. బుధవారం బోధన్ మండలం పెంటాకలాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుద్యోగ యువతీ యువకులకు మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్ఎస్ కుమార్ సహకారంతో ప్రతిమా ఫౌండేషన్, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్, టాటా స్ట్రైవ్ ఎక్స్ టెన్షన్ సెంటర్ వారి సౌజన్యంతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నత విద్య చదివిన ఉద్యోగాలు సాదించలేక ఉపాధి అవకాశాలు పొందడం లేదన్నారు. మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్ఎస్ కుమార్ సహకారంతో ప్రతిమా ఫౌండేషన్, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్,టాటా స్ట్రైవ్ ఎక్స్ టెన్షన్ సెంటర్ వారి సౌజన్యంతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు.శిక్షణ కేంద్రాలలో వివిధ రకాల పనులపై శిక్షణను ఇస్తూ ఉపాధి అవకాశాలను సైతం కల్పించనున్నట్లు వారు స్పష్టం చేశారు. శిక్షణలో ఉచిత భోజనం తో పాటు నివాసం కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తల్వెద రమణ, పెంటాకాలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, జీఎంఆర్ ఇంచార్జ్ మహేష్, టాటా స్కై రాజశేఖర్, ప్రతిమ ఫౌండేషన్ కౌశిక్, గీతారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రేఖ, ఆడెలీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ గంగా శంకర్

ఆరోగ్య విస్తరణ అధికారి వైశంకర్‌కు రాష్ట్ర కార్యవర్గంలో చోటు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఇందల్‌వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విస్తరణ అధికారిగా పనిచేస్తున్న వై.శంకం ను తెలంగాణ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఐఎన్టియూసి 3194 రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు. యాదాద్రి జిల్లాలో జరిగిన 55వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్టు తెలిపారు. ఎన్నికలకు కృషి చేసిన ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నటరాజన్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ సింగ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఇందల్ వాయి వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, ఆరోగ్య కార్యకర్త వెంకట్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.

మనువడిని హత్య చేసిన నానమ్మకు జీవితఖైదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మనుమడిని వరద కాలువలో పడవేసి హత్య చేసిన నగుపోతుల గంగవ్వకు జీవిత కారాగార శిక్ష విధిస్తు నిజామాబాద్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల బుధవారం తీర్పు వెలువరించారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ కాలనీకి చెందిన గంగవ్వ కుమారుడు గంగాధర్‌కు మూడున్నరేళ్ల కుమారుడు లక్కీ కలడు. గంగవ్వ చిత్తుకాగితాలు ఏరుకుంటు జీవిస్తుంది. ఆమె భర్త చాలా రోజుల క్రితమే చనిపోయాడు. ఆమెకు ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. పెద్ద కొడుకు గంగా ధర్ తన భార్య గంగామనిని తలపై ఇటుకతో కొట్టి చం పాడనే అభియోగాలతో జైలుకు వెళ్లి బెయిలుపై తిరిగి వచ్చాడు. ఈ సమయంలో గంగాధర్ కొడుకు, ఆయన కుమారుడు మూడున్నరేళ్ల లక్కీ పోషణకు చూసుకునేది. డెబ్బై ఏళ్ల వృద్ధురాలు కావడం దీనికి తోడు మనుమడు లక్కీ బాగోగులు భారంగా మారడంతో ఆ బాలుడిని చంపివేయాలనుకుంది. కొడుకు గంగాధర్ లేని సమయంలో 10 మే, 2023న చిత్తు కాగితాలు ఏరుకోవడానికని మనువడిని వెంట తీసుకునివెళ్లింది. కమ్మర్ పల్లి గ్రామ శివారులోని ఉప్లూర్ గ్రామానికి వెళ్లే రహదారిలోగల వరద కాలువలో మనుమడు లక్కీని పడవేసింది. వరదకాలువలోని నీటిలో బాలుడు ఊపిరాడక మరణించాడనే హత్య అభియోగాలు కోర్టు నేర న్యాయ విచారణలో నిరూపణ అయినట్లు సేషన్స్ జడ్జి సునీత తమ తీర్పులో పేర్కొన్నారు. హత్య నేరం రుజువు అయినందున గంగవ్వ కు జీవిత కారాగార శిక్ష విధిస్తు బుధవారం తీర్పు వెలువరించారు. పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవిరాజు ప్రాసిక్యూషన్ నిర్వహించారు. పిపికి సహాయకారులుగా కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ పోలీస్ కానిస్టేబుల్ రామారావు ఉన్నారు.

మహిళలపై హింసను అరికట్టేందుకు కృషి చేయాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత



మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత

నవతెలంగాణ-ఆర్మూర్

మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు కృషి చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అన్నారు. పట్టణంలోని శాస్త్రి నగర్ సిఐటియు ఆఫీసులో సిపిఎం డివిజన్ కార్యదర్శి వెంకటేశ్ ఆధ్వర్యంలో బుధవారం ఐద్వా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు, మహిళల హక్కులను సాధించుకునేందుకు మహిళలు పోరాడాలన్నారు. విద్యా, వైద్యం, ఉద్యోగం, నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ తదితరవాటిపై మహిళలకు అవగాహన కల్పిస్తు చైతన్యవంతులు చేయాలన్నారు. ఇందుకోసం ప్రతి మండలం, డివిజన్, వార్డుల్లో ఐద్వా కమిటీలో అవసరం అని అన్నారు .

మండల కమిటీ ఎన్నిక...

మండల అధ్యక్షురాలుగా అరుణ. మండల కార్యదర్శి హసీనా. జాయింట్ సెక్రెటరీ సంతోషి, గంగమణి-ఉపాధ్యక్షురాలిగా, శాహేద-క్యాషియర్, మండల కమిటీ సభ్యులుగా రిజ్వానా, జ్యోతి, కుంతాబాయి, చాందిని, సుమేరా, యమున తదితరుల్ని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ముత్యంపేట ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-దోమకొండ



దోమకొండ మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో రేణుకా దేవి ఎల్లమ్మ ఆలయం 60వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో జెడ్పిటిసి తీగల తీర్మాల్ గౌడ్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం లోని అమ్మ వారికి భక్తులు మహిళా లు పలు పూజలు చేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆశ బోయిన శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ దోమకొండ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, గొట్టుముక్కల గ్రామ అధ్యక్షుడు ఆసాని సంతోష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కదిరే గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారు నిర్వహిస్తున్న బ్యాంకింగ్ గ్రూప్స్ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల నుండి ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రజిత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్ఆర్‌బి, ఎస్ఎస్‌సి పరీక్షలకు కోసం రెండు బ్యాంచ్‌లు, 5 నెలలు ఉచిత రెసిడెన్షియల్ ఫౌండేషన్ కోర్సు కోచింగ్ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ బ్రాంచిలలో 18-03-2024 నుండి 17-08-2024 వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ , జనరల్, ఫెషనల్ డిగ్రీ కలిగిన 100 మంది అభ్యర్థులకు ఆన్లైన్ విధానంలో www.tsstudycircle.com.in లో 23-02-2024 నుంచి 06-03- 2024 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఎంపిక కోసం ప్రవేశ పరీక్ష జిల్లా కేంద్రంలో 10.03.2024 నిర్వహిస్తామని పేర్కొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి మండలం అన్నసాగర్ గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్టు నాయకులు తెలిపారు. అన్నాసాగర్ గ్రామంలో రోడ్డు వ్యవస్థ బాగాలేదని అని ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి ఎమ్మెల్యే గ్రామ అభివృధి నిధులు నుండి 15 లక్షల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు.

స్కూల్లో సైన్స్ దినోత్సవ సంబరాలు



నాగిరెడ్డిపేట్: కేరళ టాలెంట్‌స్కూల్లో

నవతెలంగాణ-సదాశివనగర్

జిల్లా వ్యాప్తంగా పలు స్కూళ్లల్లో జాతీయ సైన్స్ దినోత్సవ సంబురాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి విద్యార్థులు చేపట్టిన సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి.

సదాశివనగర్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో సైన్సు డేను ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రాజేందర్, అరవింద్ ఉపాధ్యాయులు రాజశేఖర్ ,చిత్ర, నీరజ ,దశరథ్ రమేష్ ,విద్యారమణ ,జిజియా, సౌందర్య, వీణ ,నాగలక్ష్మి అనిత ,ప్రవీణులు పాల్గొన్నారు

సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చాటాలి : డీఈవో

దోమకొండ : సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చాటాలని విద్యార్థులకు డీఈవో రాజు సూచించారు. సైన్స్ డే పురస్కరించుకొని దోమకొండ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల, బాలుర పాఠశాలలో బుధవారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను డిఈవో సందర్శించారు. ఈ సందర్భంగా డిఈవో రాజు మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మంచి ప్రయోగాలు చేశారాని భవిష్యత్తు లో విద్యార్థులు ఉత్తమ స్థాయి లో ప్రతిభలు రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలను ప్రదర్శించారని విద్యార్థులు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేరళ టాలెంట్ స్కూల్లో సైన్స్ డే

నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో గల కేరళ టాలెంట్ స్కూల్ లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎంపీపీ రాజదాస్ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శనను తిలకించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీపీ రాజుదాస్ మెడల్‌తోపాటు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నిర్మల జిమ్మీ, కాంగ్రెస్ నాయకులు ధనుంజయ్ పాల్గొన్నారు.

పిట్లం:మండలంలోని బ్లూ బెల్స్ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను మండల విద్యాధికారి దేవి సింగ్ తిలకించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రమోద్ , రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొండ చంద్రశేఖర్ , స్కూలు కరస్పాండెంట్ సంజీవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-రాజంపేట్

మండల సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా కొనసాగింది. మండల రైతు వేదికలో ఎంపీపీ లింగాల స్వరూప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో కేవలం ప్రత్యేక అధికారులు ఎంపీటీసీలతో నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీటీసీ సాగర్ రోడ్ల పక్కన ఏ విధంగా బెల్ట్ షాపులు కొనసాగిస్తారని ఎక్సైజ్ అధికారులను ప్రశ్నించారు. కేవలం వైన్స్‌కు మాత్రమే పర్మిషన్ ఉందని తెలిపారు. అనంతరం ఎంపీటీసీ రాజు మాట్లాడుతూ... రవాణా శాఖ అధికారులు మండలంలోని తలమడ్ల ,పొందుర్తి, శివాయిపల్లి, ఆరేపల్లి, పెద్దపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖకు సంబంధించి ఆరేపల్లి తండా ఉపాధ్యాయుడు సరిగ్గా విధులు నిర్వహించడం లేదని విద్యార్థులకు విద్యాబోధన నేర్పడం లేదని ఎంపీటీసీ రాజు పేర్కొనడంతో మండల విద్యాధికారి రామస్వామి స్పందిస్తూ ప్రస్తుతం ఆ ఉపాధ్యాయుడు సెలవులో ఉన్నాడని అతడు రాగానే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొండా హనుమాన్లు, వైస్ ఎంపీపీ సావిత్రి, తహసిల్దార్ అనిల్, ఎంపీడీవో రాజేశం, వివిధ శాఖ అధికారులు గ్రామాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో కూడిన చదువు ముఖ్యం.

- తహశీల్దార్ రమేష్



విద్యార్థికి జ్ఞాపికను అందజేస్తున్న తహసీల్దార్



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నవతెలంగాణ-బోధన్

విద్యార్థులు చదువుతోపాటు నేటి కాలంలో నైతిక విలువలతో కూడిన చదువు కూడా ముఖ్యమని సాలూర మండల తహసిల్దార్ రమేష్ అన్నారు. మంగళవారం రాత్రి సాలూర మండలంలోని ప్రజ్ఞశ్రీ హైస్కూల్ 24వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సరిహద్దు గ్రామంలో ఉన్నత ప్రమాణాలతో విద్య బోధన అందించడం అభినందనీయమని అన్నారు. త్వరలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. (అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించారు. వివిధ రంగాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం జ్ఞాపికలను అందించి సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లత, డైరెక్టర్ రాజు, ప్రధానోపాధ్యాయులు భవాని, ఎంఈఓ నాగనాథ్, స్థానిక ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ హనుమంతరావు, సీనియర్ ఉపాధ్యాయులు ముట్టెన్ ప్రకాశ్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఏర్గట్లలో..తడపాకల్ పాఠశాలలో..



నవీపేట్: నాళేశ్వర్ పాఠశాలలో..



ఆర్మూర్ జెంటిల్‌కిడ్స్‌లో..

సైన్స్‌తోనే మానవ మనుగడ

- ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం
- పాఠశాలల్లో సైన్స్‌ఫెయిర్ ఏర్పాటు

నవతెలంగాణ-విలేకరులు

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలుఅంశాలపై సైన్స్ ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. వాటిని ఉపాధ్యాయులు తిలకించి విద్యార్థులను అభినందించారు.

ముప్కాల్ :మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండలంలోని రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలను పరిచయం చేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో సైతం సైన్స్ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ముప్కాల్, రెంజర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం, రవి కుమార్, పీఆర్టీయూ మండల అధ్యక్షులు సామ ప్రసాద్ పాల్గొన్నారు.

నవీపేట్:నాలేశ్వర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ దినోత్సవ వేడుకల్లో మాజీ సర్పంచ్ సరీన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. 6 నుండి10వ తరగతి విద్యార్థులు సైన్స్ మరియు సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన వివిధ వర్కింగ్ మోడల్స్ భూ చలనాలు, ఋతువులు, పర్యావరణం, జల చక్రం, అగ్నిపర్వతాలు, వివిధ అంశాలను తయారు చేశారు. వాటిని సర్పంచ్ తిలకించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదీప్, ఉపాధ్యాయలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని కిడ్స్ పార్క్ స్కూల్లో సైన్స్ ఫెయిర్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇందులో విద్యార్థులు తయారు చేసిన చేసిన ప్రయోగాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ సర్ సివి రామన్ ఫోటోకి పూలమాలవేసి ఆయన చేసిన సేవలు, రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు సూచించారు. హెడ్ మాస్టర్ అసిఫ్, సిబ్బంది పాల్గొన్నారు

భీంగల్ రూరల్ :భీమ్‌గల్‌లోని శ్రీ విశ్వ భారతి విద్యాలయంలో గ్రావిటీ ఇన్నోవేషన్ ఫెస్ట్. వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సైన్స్ ఎగ్జిబిషన్ లో భాగంగా విద్యార్థులు తయారుచేసిన ఆహారం అందించే రోబో, సెన్సార్ ట్యాప్, స్మార్ట్ డస్ట్‌బిన్, ఆటోమేటిక్ జ్యూస్ డిస్పెన్సర్, ఆటోమేటిక్ పానీపూరి మెషిన్, అంధుల కోసం సెన్సార్ ఎనేబుల్డ్ షూ, తక్కువ ధరకే బేబీ ఇంక్యుబేటర్ ఈవెంట్ యొక్క ఆకర్షణలు తయారు చేశారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎంఈవో డి స్వామి ఎగ్జిబిట్‌లను సందర్శించి విద్యార్థులను, స్కూల్ మేనేజ్మెంట్ ను అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ సూర్యనారాయణ (శివ సాయిహాస్పిటల్) కరస్పాండెంట్ నిధింరాజ్, ప్రిన్సిపాల్ అపర్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ :నిజామాబాద్ నగరంలోని వినాయక బ్రాంచ్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమం నిర్వహించారు, ముఖ్య అతిథులుగా నిజామాబాద్ నగర మేయర్ దండు నీతు కిరణ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ సైన్స్ ఎక్స్‌పోను వీక్షించారు. విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిషన్ కళ్లకు కట్టినట్టుగా ఉందని ప్రశంసించారు. కార్యక్రమంలో స్కూల్ ఏజీఎం జితేందర్, ప్రిన్సిపాల్ రామకృష్ణ పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ :నేటి విజ్ఞాన పరికరాలు రేపటి టెక్నాలజీని సృష్టిస్తుందని హెూవార్డ్ పాఠశాల కరస్పాండెంట్ టివిఆర్ మూర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎస్ శశికళ అన్నారు. స్థానిక రోటరీ నగర్ నందు గల హెూవార్డ్ పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, రాబోయే తరానికి ఉపయోగపడే ప్రాజెక్టులను అలాగే మెదడుకు మేత వంటి వినుత్న కార్యక్రమాలను ఏర్పాటు చేసి చూపులకు అబ్బురపరిచినట్లు తెలిపారు. కరస్పాండెంట్ టివిఆర్ మూర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ శశికళ మాట్లాడుతూ సైన్స్‌కు అనుగుణంగా విద్యార్థులను తీర్చి దిద్దాలని ఆలోచనలతో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులందరూ పాల్గొనేలా ఉత్సాపరుస్తామని అన్నారు.



నిజామాబాద్ సిటీ: హోవర్డ్ పాఠశాలలో..

ఆర్మూర్ : పట్టణంలో గల జెంటిల్ కిడ్స్ ప్లే స్కూల్‌లో విద్యార్థులు నూతన ఆవిష్కరణలు ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ లయన్ గుజరాతి ప్రకాష్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ చేసిన రోజు 28 ఫిబ్రవరి కనుక ప్రతి సంవత్సర జాతీయ విజ్ఞాన దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాశాఖ అధికారి రాజ గంగారామ్ ఆవిష్కరణలను ఏర్పాటుచేసిన విద్యార్థులను అభినందించారు.

శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్‌ఎక్స్‌పో

పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పోని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. జి . ప్రకాష్ హాజరై మాట్లాడారు. నిత్య జీవితంలో సైన్స్ పాత్ర ఉంటుందని టెక్నాలజీ పై విద్యార్థులకు పట్టు ఉండాలని తెలిపారు. ప్రిన్సిపాల్ ముత్తు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో సైన్స్ ది చాలా ముఖ్యమైన పాత్ర అని అన్నారు. ఈ సైన్స్ ఫేర్ లో 1వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు అనేక సైన్స్ ప్రాజెక్ట్ తయారు చేశారు . ప్రైమరీ కో ఆర్డినేటర్ ప్రసన్న, ప్రీ ప్రైమరీ కో ఆర్డినేటర్ శ్రీ విద్య, డీన్ సంతోష్, ఇంఛార్జి రాకేష్ పాల్గొన్నారు.

పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించి ,పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించినారు. పట్టణంలోని మామిడిపల్లి ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించినారు. కార్యక్రమంలో ప్రధా నో ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, ,రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి:జక్రాన్ పల్లి మండలం తొర్లికొండ పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఎస్సే రైటింగ్, రంగోలి, ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ సైన్స్ అనేది నిత్యజీవితంతోటి ముడిపడి ఉందని తెలిపారు.

ఏర్గట్ల:సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని తడపాకల్ పాఠశాలలో క్విజ్,ఉపన్యాస పోటీలను నిర్వహించి, విద్యార్థులకు బహు మతులను అందజేశారు. ప్రధానో పాధ్యాయులు జావీద్ పాల్గొన్నారు.

తొర్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. పీపుల్స్ వారియర్స్ స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు ఈర్గ సృజన్, సభ్యులు రాజ్ కుమార్, నిఖిల్ పాల్గొని పాఠశాల సైన్స్ ల్యాబ్‌కు పరికరాలను వితరణ చేశారు. ప్రధానోపాధ్యాయులు దశెంధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి :మండల కేంద్రంలోని క్రిష్ణవేణి పాఠశాలలో విద్యార్థులు సౌర వ్యవస్థ, ఋతువులు, విద్యుత్ సరఫరా, నీటి వనరులు, కిరణ జన్య సంయోగ క్రియ, శ్వాస వ్యవస్థ ప్రాముఖ్యత, మొక్కల అంకురు ఉత్పత్తి, మానవ విసర్జక వ్యవస్థ, సమగ్ర వ్యవసాయ వ్యవస్థ, మురికి నీటి శుద్ధి కేంద్రం తదితర నమూనాలను తయారు చేసిన వాటి గురించి సమగ్రంగా వివరించారు. పలువురు విద్యార్థులు మూడు భాషల్లో ఉపన్యాసాన్ని ఇచ్చారు. విద్యార్థులు ప్రదర్శించిన పరికరాలను, నమూనాలను పరిశీలించిన యజమాన్యం వారిని అభినందించింది. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చౌట్‌పల్లి సుధాకర్ గౌడ్, పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ చిలుక గంగ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కుందారం సచిన్, డైరెక్టర్ జుంబరత్ రణధీం పాల్గొన్నారు.

మండలంలోని బషీరాబాద్ మండల ప్రజాపరిషత్ పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్స్‌ను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, సీనియర్ ఉపాధ్యాయులు మధుసూదన్, వీడిసి చైర్మన్ బాజన్న, ఎస్ఎంసి మాజీ చైర్మన్ శ్రీనివాస్, డాక్టర్ మురళి హాజరై తిలకించి విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్, సి.మోహన్, కవిత, పాల్గొన్నారు.

కోటగిరి:మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద పాఠశాలలో విద్యార్థులు పలు అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు శాస్త్ర సాంకేతిక రంగాలపై అభిరుచిని అలవర్చుకోవడం, సైన్స్ దృక్పథం పెంపొందించుకోవడం అభినంద నీయమని ప్రధానోపాధ్యాయురాలు రజనీ పేర్కొన్నారు.



కోటగిరిలో..



కమ్మర్‌పల్లిలో..



నిజామాబాద్ సిటీ: వినాయక్‌నగర్ బ్రాంచ్ శ్రీచైతన్య టెక్నోలో



నిజామాబాద్ సిటీ: లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో..



ముప్కాల్ : రెంజర్ల ఉన్నత పాఠశాలలో..



భీంగల్‌రూరల్ : సైన్స్ ప్రదర్శనలు తిలకిస్తున్న ఎంఈవో



సిరికొండ: కిడ్స్ పార్క్‌స్కూల్లో



జక్రాన్‌పల్లి :తొర్లికొండ పాఠశాలలో..

బిసి కులగణనకు బిజెపి వ్యతిరేకం

- మేము గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ
- ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- చైర్మన్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఖిల్లా డిచ్ పల్లి సహకార సొసైటీ చైర్మన్‌గా డిచ్ పల్లి మండలం లోని యానంపల్లి గ్రామానికి చెందిన ఎం రామచందర్ గౌడ్ బుధవారం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బీసీలు ఉన్నవారందరికీ అభివృద్ధి చేయడానికి కుల గణన చేపట్టడానికి అసెంబ్లీలో తీర్మానం చేసిన బిజెపి బీసీ కులగణనను ఒప్పుకోవడం లేదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడానికి గతంలోని ఎజెండాలో పెట్టామని దానికి చట్టబద్ధత కల్పిస్తామన్నారు. పసుపు బోర్డు తెస్తానని పేపర్ మీద ప్రకటించారని కానీ నేటికీ అతిగతి లేదని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ మున్సిపల్ జిల్లా పరిషత్ మండల పరిషత్ సర్పంచ్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్నారు. అభివృద్ధి చేసి కోట్లు అడగాలి తప్ప కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందొద్దని అన్నారు. అంతకుముందు డిసిఓ కార్యాలయ అధికారి బుచ్చన్న నూతన చైర్మన్ రాంచందర్‌గౌడ్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే చైర్మన్ ను శాలువా తో సత్కరించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, వైస్ చైర్మన్ కుమ్మరి చిన్న గంగారం, సొసైటీ సీఈవో కిషన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అమృత పూర్ గంగాధర్, నాయకులు కంచెట్టి గంగాధర్, పొలసాని శ్రీనివాస్, బూస సుదర్శన్, ఏజి దాస్, డాక్టర్ షాదుల్లా, న్యాస రాజేశ్వర్, డిసిఓ కార్యాలయ అధికారి పోచన్న, రాష్ట్ర నాయకులు శేఖర్ గౌడ్, మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, దర్మగౌడ్, ఎంపిటిసి నర్సయ్య, నాయకులు కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చైర్మన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఫేర్వెల్ లో ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి..

ఖిల్లా డిచ్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఇచ్చిన ఫేర్వెల్ పార్టీకి ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి బుధవారం రాత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.